

కార్మెల్‌మాతను దర్శించుకున్న భక్తులు

ఫిరంగిపురం: కార్మెల్‌కొండపై ఉన్న కార్మెల్ మాతను దర్శించుకునేందుకు కర్నూలు, జమ్మలమడుగు, నంద్యాల, ధర్మవరం ప్రాంతాలనుంచి భక్తులు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



సబ్‌జైల్‌ను తనిఖీ చేసిన న్యాయమూర్తి

గురజాల : సబ్‌జైల్‌ను సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు ఆదివారం తనిఖీ చేశారు. ఆయన వెంట న్యాయవాది కలివెల ప్రభుదాసు, జైలు సూపరింటెండెంట్ సీహెచ్ సుబ్బారెడ్డి ఉన్నారు.

బండ్లమ్మకు పూజలు



చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలులో గల శ్రీ బగళాముఖి బండ్లమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.



ప్రచార పర్వం

తాడికొండ మండలం లింగాయపాలెంలో ట్రాక్టరుపై వెళ్తున్న కూలీలను పలకరిస్తూ, ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి మేకతోటి సుచరిత - తాడికొండ



మంగళగిరి మూడో వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి పర్యటిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యకు స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలికారు. - మంగళగిరి



కొల్లిపర గ్రామంలో రోడ్ షోలో వైఎస్సార్ సీపీ తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరించారు. - కొల్లిపర

న్యూస్‌రీల్

వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేస్తాం

వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్య



పట్నంబజారు: గుంటూరు నగరంలోని వాకింగ్ ట్రాక్స్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని వైఎస్సార్ సీపీ గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్య పేర్కొన్నారు. ఆదివారం చుట్టుగుంటలోని పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ వద్ద వాకర్స్‌తో ముచ్చటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని విన్నవించారు. నిత్యం అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడే సీఎం వైఎస్ జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడుతున్న తనని, ఏడు నియోజకవర్గాల అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక కార్పొరేటర్ అడకా పద్మావతి, వెంకటేష్, బాజీ, సుబ్రహ్మణ్యం, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్



నెహ్రూనగర్: ఆర్యవైశ్య సంఘం గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా కోట రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాజాగారితోటలో ఆర్యవైశ్య అర్బన్ జిల్లా అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా సాధు ప్రతాప్ వ్యవహరించారు. అధ్యక్ష పదవికి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేయగా, వారిలో ఇద్దరు విరమించుకోవడంతో కోట రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అర్బన్ జిల్లా పరిధిలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆర్యవైశ్య ముఖ్య నాయకులు ఆతుకూరి ఆంజనేయులు, టీఎల్‌వీ ఆంజనేయులు, అన్నా పూర్ణచంద్రరావు, వైవీఎస్ వెంకయ్య, ఆతుకూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై జీజీహెచ్‌లో మాక్ డ్రిల్

గుంటూరు మెడికల్: పెరుగుతున్న రోగుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గుంటూరు జీజీహెచ్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆదివారం జీజీహెచ్‌లో ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఆస్పత్రికి ఇన్ పేషంట్లు మూడు వేలనుంచి నాలుగు వేలమంది, అవుట్ పేషంట్‌లు, వారి సహాయకులు పదివేల మందికి పైగా వస్తున్నారని పేర్కొన్నారు. వారి భద్రతకోసం ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర చర్యల కోసం జీజీహెచ్ ఎలక్ట్రీషియన్(9989742529), ఆర్ఎంఓ(995933 3472), డీసీఎస్ ఆర్ఎంఓ(98669 09973), సీఎస్ఆర్ఎంఓ(9849903088), ఫైర్ స్టేషన్(0863- 22340 99), జీజీహెచ్ సూపరింటెండెంట్(9849903 089), జీజీహెచ్ పోలీసు ఔట్ పోస్ట్, ఏపీ ఎంఎస్ఐడీసీ ఏఈ ఎలక్ట్రికల్(94948541 61), డీఈ(89786808 11), జిల్లా ఫైర్ ఆఫీసర్ (9440810051) ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

నిప్పుల కొలిమిలా రెంటచింతల



రెంటచింతల: రెంటచింతల నిప్పుల కొలిమిలా మారింది. ఆదివారం గ్రామంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 46.3, కనిష్ఠ ఉష్ణోగ్రత 29.1 డిగ్రీలుగా నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఈ ఏడాది రెంటచింతలలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇది. ఉదయం 10 గంటల నుంచే వడగాడ్పులు వీస్తుండటంతోపాటు ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు. దీంతో రహదారులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి.

నేడు పొన్నూరుకు సీఎం వైఎస్ జగన్

సంక్షేమ పథకాలతో పేదల తలరాతలు మార్చారు..అభివృద్ధిలో పరుగులు పెట్టించి బడా పారిశ్రామిక వేత్తలు సైతం రాష్ట్రం వైపు చూసేలా చేశారు. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పేదలకు భవిష్యత్తుపై భరోసా కల్పించారు. సంక్షేమ పథకాల నగదును నేరుగా మహిళల ఖాతాల్లోనే వేస్తూ వారు ఆర్థిక స్వావలంభన సాధించేలా కృషి చేశారు. అవ్వాతాతలకు ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తూ వారికి అండగా నిలిచారు.. ఇలా ఒకటా.. రెండా.. ఈ ఐదేళ్ల కాలంలో ఎన్నో పథకాలతో అన్నివర్గాలకు సంక్షేమం అందిస్తూ... అండగా నిలిచారు సీఎం వైఎస్ జగన్. ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు పొన్నూరు రానున్న తమ సంక్షేమ రేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు ప్రజానీకం సిద్ధమయ్యారు.



సభా స్థలాన్ని పరిశీలిస్తున్న లేళ్ల అప్పిరెడ్డి, పోలీస్ అధికారులు



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న అంబటి మురళీకృష్ణ, నాయకులు

పొన్నూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సోమవారం పొన్నూరుకు రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగిస్తారు. పర్యటన ఏర్పాట్లను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకు అంబేడ్కర్ సెంటర్‌లో బహిరంగ సభ జరిగే ప్రదేశం, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి అధికారులు, నాయకులకు

అంబేడ్కర్ సెంటర్‌లో బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

- సిద్ధమైన హెలిప్యాడ్, సభా స్థలం
- ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ

పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాల్గొనే బహిరంగ సభకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరవుతున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. సీఎం వైఎస్ జగన్ పర్యటనలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు. భద్రతా ఏర్పాట్లను ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీలు రమేష్, పోతురాజు, శాంతకుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్లా, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ రూత్ రాణి, నాయకులు షేక్ నాజర్, వడ్రాణం ప్రసాద్, దాసరి నారాయణరావు, వట్టిప్రోలు రంగారావు, బొద్దులూరి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఏపీ ఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు



గుంటూరు మెడికల్: పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రతి ఉద్యోగి వారు పనిచేస్తున్న నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలని ఏపీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు ఘంటసాల శ్రీనివాసరావు ఎన్నికల అధికారిని ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేస్తూ ఫామ్-12 సమర్పించని వారు వెంటనే స్పందించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో అందించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సాధారణ ఎన్నికలలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఫామ్-12 సమర్పించేందుకు మే 1వరకు గడువు ఇచ్చినందుకు రాష్ట్ర ఎన్నికల అధికారికి, జిల్లా ఎన్నికల అధికారికి ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ గుంటూరు జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఒక్క రోజు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాని ముదిరాజ్, పక్కన ధీరజ్ తదితరులు

విడదల రజినికి బీసీలందరి మద్దతు

- టీడీపీ కుల అహంకారం ప్రదర్శిస్తున్నా మౌనంగానే ముందుకు..
- రజినమ్మను గెలిపించేందుకు బీసీలంతా సిద్ధంగా ఉన్నాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాని ముదిరాజ్

పట్నంబజారు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బీసీలందరి మద్దతు మంత్రి విడదల రజినికే ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాని ముదిరాజ్ చెప్పారు. గుంటూరు పట్టణానికి చెందిన పలు బీసీ కులాల ముఖ్య నాయకులు ఆదివారం స్థానిక చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ విడదల రజిని బీసీ మహిళ అవడం తమకు గర్వంగా ఉందని చెప్పారు. నిరంతరం ప్రజాసేవలోనే ఉంటూ విడదల రజిని మంత్రిగా ఈ రాష్ట్రానికి ఎంతో సేవ చేశారన్నారు. టీడీపీ రౌడీమూకలు రజిని కార్యాలయాన్ని పగలగొట్టినా ఆమె సహనంగానే ఉన్నారని చెప్పారు. టీడీపీ అభ్యర్థి రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నా.. ఆ పార్టీ నేతలు కుల అహంకారాన్ని ప్రదర్శిస్తున్నా సహనంతో ముందుకు సాగుతున్న విడదల రజినమ్మను గెలిపించుకునేందుకు గుంటూరు పశ్చిమ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు.

టీడీపీ నేతలది పెత్తందారి స్వభావం..

బీసీ సంఘం యువజన నాయకుడు చంద్రగిరి ధీరజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పెత్తందారులకే భవిష్యత్తు ఉంటుందని, ఆ పార్టీ నేతలది పెత్తందారి మనస్తత్వం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సంఘం గుంటూరు నగర అధ్యక్షుడు పోకల వసంత్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేకల మాధవయాదవ్, మహిళా నేత వక్కా రాణి, నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాల వెంకటరమణ తదితరులు మాట్లాడారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వరికెళ్ల రవికుమార్, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సున్నం మల్లికార్జునరావు, జాతీయ బీసీ సంఘం నాయకులు కొండా రవియాదవ్, పల్లపు శ్రీకాంత్, పట్టణ రజక సంఘం నాయకులు రోజా, రాణి తదితరులు పాల్గొన్నారు.

అక్రమాల చెరవీడి.. అభివృద్ధి బాటపట్టి

వైఎస్సార్ సీపీ హయాంలో పొన్నూరులో అభివృద్ధి పరుగులు



పట్టణంలో సర్వాంగ సుందరంగా నిర్మితమైన జగనన్న ఇల్లు




పొన్నూరులో రూ. కోటితో అభివృద్ధి చేసిన పార్కు



మన్నవ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- పెత్తందారీ వ్యవస్థను పడగొట్టిన వైఎస్సార్ సీపీ
- రెండు దశాబ్దాల టీడీపీ పాలనకు చరమగీతం పాడిన ప్రజలు
- ఐదేళ్లలో సుమారు రూ.350 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా రూ. 1679.88 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ



గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. నేడు గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సాకారం దిశగా ప్రతి గ్రామంలో నూతన సచివాలయ భవనాలు నిర్మించి ప్రభుత్వ సేవలను సీఎం జగన్ చేరువ చేశారు.

ఇది కదా.. అభివృద్ధి

పొన్నూరు: పాతికేళ్ల టీడీపీ హయాంలో మగ్గిన పొన్నూరు నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడదూరంలో ఉంది. దశాబ్దాల కాలంగా పెత్తందారీ వ్యవస్థ కొనసాగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దౌర్జన్యాలు, అక్రమాలతో నిండిన టీడీపీ పాలనతో విసిగిన పొన్నూరు ప్రజలు 2019 ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి పట్టంకట్టి టీడీపీకి చరమగీతం పాడారు. సీఎం జగన్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నేతృత్వంలో పొన్నూరు దశ దిశగా పూర్తిగా మారిపోయింది.

- వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పొన్నూరు నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారిపోయింది. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర పొన్నూరులో కొనసాగింది. దశాబ్దాలుగా టీడీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి లేక పొన్నూరు వెనుకబడిపోయిందని ఈ ప్రాంత ప్రజలు తమ బాధలను వైఎస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న జగనన్న నేనున్నాను, నేను విన్నాను అంటూ ప్రజలకు అభయమిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పొన్నూరు అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరువచేశారు. పాతిక సంవత్సరాల టీడీపీ హయాంలో చూడని అభివృద్ధి, సంక్షేమాన్ని ఈ ప్రాంతవాసులు ఈ ఐదేళ్ల కాలంలో చూశారు. సుమారు రూ. 350 కోట్లకు పైగా వ్యయంతో అభివృద్ధి (రోడ్లు, సైడ్ డ్రెయిన్లు పనులు, పార్కులు, ప్రభుత్వ భవనాల నిర్మాణం), రూ.1671 కోట్లు అర్హులైన లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది.
- పట్టణం, గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలన్న ఆశయంతో వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను అత్యాధునిక వసతులతో మెరుగుపరిచి, పలు గ్రామాల్లో నూతన భవనాలు నిర్మించి నిష్ణాతులైన వైద్యులను ఏర్పాటు చేసి ప్రభుత్వం వైద్య సేవలందిస్తుంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో ఇంటివద్దకే వైద్యసేవలు అందించారు.
- గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాలను నిర్మించి వ్యవసాయ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు సలహాలు, సూచనలను అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.
- రూ. కోట్ల వ్యయంతో జగనన్న కాలనీల్లో ఇంటి స్థలాలు మంజూరు చేయడమే కాక, ప్రభుత్వమే ఉచితంగా ఇళ్లు నిర్మిస్తోంది.
- అమ్మ ఒడి అర్హులైన ప్రతి విద్యార్థికి అందించి పేద పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోంది. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే కాక, పాఠశాలల్లోనే ఇంటర్మీడియెట్ విద్యను కల్పించి, బాలికల డ్రాపౌట్స్‌ను తగ్గించింది.
- పట్టణంలో ఇరుకైన ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ సమస్యతో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రోడ్డు విస్తరణతో ప్రభుత్వం మోక్షం కలిగించింది. విస్తరణలో నష్టపోయిన ఇళ్ల మరమ్మతుల కోసం రూ. 3.79 కోట్లు అందించింది. సుమారు రూ.7 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు ..

పథకం	మొత్తం లబ్ధిదారులు	బ్యాంకులో జమ (రూ.లలో)
ఆసరా	55082	18,79,17,893
అమ్మ ఒడి	52400	82,68,33,000
చేదోడు	1465	10,60,000
క్రాప్ ఇన్సూరెన్స్	14250	3,75,40,309
ఈబీసీ నేస్తం	3105	8,35,65,000
రైతుల ఇన్‌ఫుట్ సబ్సిడీ	26570	6,90,17820
జగనన్న తోడు	11380	1,69,90,000
జగనన్న వసతి దీవెన	15042	1,90,13,008
జగనన్న విద్యాదీవెన	16432	7,20,18,572
రైతు భరోసా	38028	41,91,52,250
సున్నావడ్డీ పంటల రుణాలు	12248	8,83,3581
సున్నావడ్డీ	68781	2,32,95,747
వాహన మిత్ర	2300	4,03,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	13437	11,90,26,088
వైఎస్సార్ చేయూత	17200	43,87,500
వైఎస్సార్ పెన్షన్ కానుక	53231	82,91,84,500

నియోజకవర్గ స్థాయిలో ఇలా వివిధ పథకాల ద్వారా గడిచిన ఐదేళ్లలో మొత్తం రూ. 1679.88 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది.

గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి



పొన్నూరు అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరిగింది. రోడ్డు విస్తరణ చేసి ప్రజల దశాబ్దాల కలను ప్రభుత్వం నెరవేర్చింది. పట్టణంలో రూ.కోట్లతో పార్కుల అభివృద్ధితో పాటు, ప్రతి వార్డులో సిమెంటు రోడ్లు, సైడ్ కాల్వలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరిగాయి.

- గేరా కుమారి, మాజీ కౌన్సిలర్, పొన్నూరు

మేనిఫెస్టోతో అందరి జీవితాల్లో వెలుగు

- ఓట్లు అడిగేందుకు ప్రజల వద్దకు హీరోగా వెళ్తున్న పార్టీ వైఎస్సార్ సీపీనే
- పేద కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దాలనేది జగనన్న లక్ష్యం
- జూన్ 4 తర్వాత కానరాని టీడీపీ..
- ఉమ్మడి జిల్లాలో 17 నియోజకవర్గాలు వైఎస్సార్ సీపీ కైవసం ఖాయం


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యే గిరిధర్, మాజీ ఎంపీ మోదుగుల

నగరంపాలెం: ఏపీలో 2019 ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. గుంటూరు బృందావన్ గార్డెన్స్ వైఎస్సార్ సీపీ ప్రాంతీయ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డితో కలిసి ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. నేడు 'మీ కలలు, నా పథకాలు' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోతో ప్రతి ఒక్కరి జీవితాలు మెరుగుపడతాయని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోను తూ.చ తప్పకుండా అమలు చేస్తూ, ఓట్లు అడిగేందుకు ప్రజల వద్దకు హీరోగా వెళ్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని చెప్పారు. ఏపీలోని పేద కుటుంబాల అన్నింటినీ ఉన్నతంగా తీర్చిదిద్దాలనే ఏకైక లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను కొనసాగిస్తారన్నారు. రైతుల పక్షపాతిగా, యువతకు నైపుణ్యాలు పెంపొందించేలా, ఉద్యోగాల కల్పన దిశగా ముందుకెళ్లారన్నారు. చంద్ర బాబు రుణమాఫీ చేస్తానని నమ్మబలికి ప్రజలను దారుణంగా మోసగించారని ఆరోపించారు. మూడు సెంట్ల స్థలంలో ఇళ్లు నిర్మిస్తామని చెప్పారని, ఎక్కడైనా ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. 2014–19లో టీడీపీ జనసేన, బీజేపీ ఏకమై ప్రజలకు 650 వాగ్దానాలు చేశారని, వాటి అన్నింటిని ప్రజలకు కనిపించకుండా ఉండేందుకు వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆరోపించారు. ప్రజలకు మోసపూరిత హామీలు ఇవ్వడం సీఎం వైఎస్ జగన్‌కు తెలియదన్నారు. ఈసారి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ మెజారిటీతో గెలిచి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు.

ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఏపీలోని 87 శాతం పేద ప్రజల గుండె చప్పుడు మేనిఫెస్టో అని పేర్కొన్నారు. 2014లో టీడీపీ మేనిఫెస్టోలో 650 హామీలలో ఒక్క శాతం అమలు చేయలేదని ఆరోపించారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏ సంపద సృష్టించారని ప్రశ్నించారు.

మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అభివృద్ధి ఒక వైపు, సంక్షేమం మరో వైపు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లారని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎన్నికల మేనిఫెస్టో పేదవాడి గ్రంథాలయమని చెప్పారు. వైఎస్సార్ సీపీకి మహిళలు హారతులిస్తూ, కుంకుమతో స్వాగతిస్తున్నారని అన్నారు. జూన్ 4 తర్వాత అసెంబ్లీలో టీడీపీ కానరాదని, మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కూటమి వైఎస్సార్ సీపీ చేతిలో చిత్తుగా ఓడిపోతుందని ఆరోపించారు.

ఉమ్మడి జిల్లాలోని 17 నియోజకవర్గాలను వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. ఏబీఎన్, ఈటీవీ, టీవీ 5, మహా టీవీలకు వైఎస్సార్ సీపీ చేస్తున్న మంచి కానరాదని ఆరోపించారు. ఎమ్మెల్సీ పదవి కోసం డొక్కా మాణిక్య వరప్రసాద్ టీడీపీలో చేరారని విమర్శించారు.

మేనిఫెస్టో మాకు పవిత్ర గ్రంథం

శాసన మండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి

పట్నంబజారు: మేనిఫెస్టో అంటే ఒక పవిత్ర గ్రంథంలా భావిస్తారు.. చేసేదే చెప్తారు.. చెప్పింది ఖచ్చితంగా చేసి తీరేవ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని శాసనమండలి విప్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. చెప్పింది చేశాం.. చేసేదే చెప్తాం.. అంటూ 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి నూతన రాజకీయ ఒరవడికి సీఎం వైఎస్ జగన్ నాంది పలికారన్నారు. ఆదివారం ఆయన గుంటూరు నగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ లోక్‌సభ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విడదల రజినిలను గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల మేనిఫెస్టోపై హర్షం వ్యక్తమౌతున్నట్లు తెలిపారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం హామీల్ని నెరవేర్చి.. మంచి జరిగితేనే మళ్లీ ఆశీర్వదించాలన్న జగన్ ధైర్యమే కొండంత బలంగా.. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌లా పవిత్రంగా భావించే సీఎం వైఎస్ జగన్ పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన ప్రమాణాలు పెంచడమే ధ్యేయంగా అన్ని అంశాల్ని పరిగణలోకి తీసుకుని కిందటి ఎన్నికల్లో మేనిఫెస్టోను ప్రకటించి, ఆచరణలో అమలు చేసి చూపించారని చెప్పారు. ఆ ప్రకారంగానే మళ్లీ ఈసారి కూడా మేనిఫెస్టోను రూపకల్పన చేసినట్లు తెలిపారు. గతంలో మాదిరిగానే నవరత్నాల పథకాలన్నీ కొనసాగిస్తూ.. పేద మధ్యతరగతి వర్గాల ఆత్మ గౌరవాన్ని పెంపొందించేలా మరిన్ని కొత్త కార్యక్రమాలను జోడించడం జరిగిందని వివరించారు. ఈ నేపథ్యంలో ఏడాదికేడాదికి పేదల అభివృద్ధి, సంక్షేమం తాలుకూ ప్రగతి కనిపించేలా అడుగులు వేయబోతున్నట్లు తెలిపారు. కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, రైతు, మహిళల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ఒక దిక్సూచిలా పనిచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం మేనిఫెస్టో

తెనాలి: వైఎస్సార్ సీపీ 2019 ఎన్నికలకు రూపొందించిన మేనిఫెస్టో అమలుతో గత అయిదేళ్లుగా రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల స్థితిగతులు మెరుగుపడ్డాయని, తాజా మేనిఫెస్టోతో రానున్న కాలంలో వారి భవిష్యత్‌కు మరింతగా తోడ్పడుతుందని ఆ పార్టీ తెనాలి అసెంబ్లీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక గంగానమ్మ పేటలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం పార్టీ పరిశీలకుడు మందపాటి శేషగిరిరావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నవరత్నాల సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని చెబుతూనే రైతుభరోసాను రూ.13,500 నుంచి రూ.16 వేలకు, అమ్మ ఒడి సాయాన్ని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు పెంపుదల చేయటం గొప్ప విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు చేయూత సాయాన్ని కొనసాగించటం, అగ్రవర్ణాల్లోని పేదలకు ఈబీసీ నేస్తం, కాపు నేస్తం పథకాల పెంపు బాగుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు తగినట్టుగా మేనిఫెస్టోను రూపొందించి, ప్రతి సంక్షేమ పథకాన్ని క్యాలెండరు ప్రకారం అమలు చేసిన ఘనత జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వీరితో పార్టీ నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మేకల రవికుమార్, ప్రసాదం బాలగురవమ్మ, జిలాని ప్రభృతులున్నారు.


వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోతో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

చేనేతలను ఆదుకున్నది జగనన్నే

- మంగళగిరి, ఎమ్మిగనూరులో ఇద్దరు చేనేత ఆడపడుచులకు ఎమ్మెల్యే టికెట్లు
- చేనేత సంఘీయుల ఆత్మీయ సమావేశంలో మంత్రి విడదల రజిని
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన సంఘ నాయకులు


పార్టీలో చేరిన ముస్లిం మైనారిటీలతో మంత్రి రజిని

పట్నంబజారు: చేనేతన్నలకు వెన్నుదన్నుగా నిలబడిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని చెప్పారు. సొంత మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికునికి ఏడాదికి రూ.24 వేల చొప్పున గత ఐదేళ్లలో ఒక్కొక్కరికీ రూ.1.20 లక్షలు చొప్పున ఇచ్చి జగనన్న తన గొప్ప మనసును చాటుకున్నారన్నారు. గుంటూరు అరండల్‌పేట వైన్స్ డీలర్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో ఆదివారం చేనేత వర్గీయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సీఎం జగనన్న చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అమేజాన్ వంటి సంస్థల్లో ఆన్‌లైన్‌లో చేనేత ఉత్పత్తుల విక్రయాలు జరిగేలా ఏర్పాట్లు చేశారని తెలిపారు. దీనివల్ల మన చేనేత ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించే వీలు ఏర్పడిందన్నారు. ఆప్కోలో నిల్వ ఉన్న సరుకులను కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున సాయం అందించారని, చేనేత కులాలకు విడివిడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి పలువురికి కార్పొరేషన్ చైర్‌పర్సన్లుగా, డైరెక్టర్లుగా అవకాశాలు కల్పించి రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడ్డారని చెప్పారు. గుంటూరు జిల్లాలో చేనేతలకు తాను మొదటి నుంచి అండగా ఉంటున్నానని, భవిష్యత్‌లో కూడా నా సహకారం ఇలాగే కొనసాగుతుందని మంత్రి రజిని చెప్పారు. మంగళగిరి, ఎమ్మిగనూరులో ఈసారి జగనన్న ఇద్దరు చేనేత ఆడపడుచులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని కొనియాడారు. చేనేత ఆడపడుచులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని చెప్పారు. అదేవిధంగా తోటి బీసీ ఆడపడుచును అయిన తన విజయానికి కూడా మీవంతు సహకారం అందించాలని కోరుతున్నానన్నారు. సమావేశానికి వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నా మాస్టారు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వి. వెంకటేశ్వర్లు, సభ్యులు మసనం దామోదరం, తోటా సత్యం, పద్మశాలి సంక్షేమ సంఘం గుంటూరు పట్టణ అధ్యక్షుడు గుర్రం వీరయ్య, కోశాధికారి సుబ్బారావు, సత్యం, నారాయణస్వామి, ఉడతా కృష్ణ, ఈశ్వరరావు, గాజుల సత్యన్నారాయణ, నాగేశ్వరరావు, చేనేత నాయకులు ప్రవీణకుమార్, పాండురంగారావు, వీరనాల వెంకటేశ్వర్లు, వెనిగళ్ళ శ్రీనివాసరావు, కస్తూరి రామయ్య, గణేష్, దేవిప్రసాద్, సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ప్రలోభాలకు ఎవరూ లొంగరు

పట్నంబజారు: టీడీపీ ప్రలోభాలకు లొంగే వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఎవరూ లేరని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. టీడీపీ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో శనివారం 23వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరగా.. వారంతా తిరిగి ఆదివారం వైఎస్సార్ సీపీ గూటికి చేరుకున్నారు. స్థానిక శ్యామలనగర్‌లోని మంత్రి నివాసంలో పార్టీ చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ టీడీపీ ప్రలోభాలు పెట్టి బలవంతంగా వారి పార్టీలోకి వైఎస్సార్ సీపీ కార్యకర్తలను చేర్చుకోవాలని చూస్తోందన్నారు. శనివారం కొంతమందిపై బలవంతంగా పసుపు కండువాలు కప్పారని, వారు తిరిగి మళ్లీ వైఎస్సార్ సీపీ గూటికి చేరారని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో 23వార్డుకు చెందిన కరణం రాము, షేక్ సలీం, బొమ్మిశెట్టి రాము, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు. అలాగే నగరంలోని 45వ డివిజన్‌కు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తిమ్మిశెట్టి ఈశ్వరయ్య వైఎస్సార్ సీపీలో చేరారు.

పేదల కేంద్రంగా సంక్షేమ పాలన

- ఐదేళ్ల పాలన నభూతో నభవిష్యత్
- సీఎం జగన్‌మోహన్ రెడ్డికి మరెవ్వరూ సాటిరారు
- బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి


మాట్లాడుతున్న డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వేదికపై మల్లాది విష్ణు, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: సుదీర్ఘ పాదయాత్రలో వచ్చిన వినతుల ప్రకారం పేదవారికి మెరుగైన జీవనం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చాలనే భావనతో గత ఐదేళ్లుగా రాష్ట్రంలో సాగిన సంక్షేమ పాలన దేశంలోనే గొప్పదని శాసనమండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ తరహా పరిపాలన ఇంతవరకు ఎవ్వరూ చేయలేదనీ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిలా సంక్షేమాన్ని ఇస్తామని రానున్న 40 ఏళ్లలోనూ మరెవ్వరూ అనగలిగినవారు లేరని చెప్పారు. ఇదేవిధంగా కొనసాగితే మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో పేరెన్నికగన్న రాష్ట్రంగా రూపుదిద్దుకుంటుందని స్పష్టం చేశారు. బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం దేవీప్రియ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. సభలో డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల్లోని పేదలు ఇతరులతో సమానంగా జీవించాలనే విశ్లేషణలతో అనువైన సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మరెవరూ సాటిరారని చెప్పారు.

- విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, దేవాలయ వ్యవస్థకు కీలకమైన అర్చకులు, పురోహితులను ఆదుకుంటున్నది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని గుర్తుచేశారు. అర్చకులు, పురోహితులకు గృహనిర్మాణం, విద్య, ఆరోగ్యం అంశాల్లో సంతృప్తస్థాయిలో పథకాలను అందించినట్టు తెలిపారు. కరోనా కాలంలో దేవాలయాల మూసివేతతో ఇబ్బందులు పడుతున్న 31 వేల అర్చకులకు రూ.15 కోట్ల ఆర్థిక సాయం అందించినట్టు చెప్పారు. టీటీడీలో ఘనాపాటీలకు సంభావనను పెంపుదల చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో బ్రాహ్మణులు 50 వేల మందికి రూ.279 కోట్ల సాయం అందితే, ప్రస్తుత ప్రభుత్వం సంతృప్తస్థాయిలో సంక్షేమాన్ని అందిస్తూ 1.31 లక్షల మందికి రూ.789 కోట్లను అందజేసినట్టు వివరించారు. బ్రాహ్మణుల్లోని పేదలకు ఈబీసీ నేస్తం కింద రూ.15 వేల ఆర్థికసాయం అందిస్తున్నట్టు చెప్పారు.
- వైఎస్సార్ సీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య తన ప్రసంగంలో చంద్రబాబు హయాంలో ఎన్నో ఆలయాలను కూలగొట్టినట్టు గుర్తుచేశారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వేలాది ఆలయాలను పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆలయ వ్యవస్థ అభివృద్ధి, అర్చకులు, పురోహితుల సంక్షేమానికి కట్టుబడిన రాష్ట్రప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.
- తెనాలి అసెంబ్లీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ అగ్రకులాల్లోని పేదలను గుర్తించింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఈబీసీ నేస్తం కింద 670 మంది పేద బ్రాహ్మణులకు రూ.15 వేల ఆర్థికసాయం అందించానని, 474 మందికి ఇళ్లస్థలాలను ఇచ్చినట్టు గుర్తుచేశారు. తెనాలికి ఖ్యాతిని తీసుకొచ్చిన మహనీయుల విగ్రహాలతో రూపుదిద్దుతున్న తెనాలి బండ్‌పై ప్రప్రథమంగా అర్చకోద్యమ పితామహుడు టి.రామాచార్యులు, తదుపరి పాతూరి రామకృష్ణకవి విగ్రహాలను ప్రతిష్ఠించినట్టు గుర్తుచేశారు. సీఎం జగన్ ఆశీర్వాదంతో గరిష్ఠంగా సంక్షేమాన్ని అందిస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్యను గెలిపించాలని కోరారు. బ్రాహ్మణ పరిషత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరావరం వెంకట రామగోపాల్, పోతావఝుల పురుషోత్తమశర్మ, పర్యవేక్షించిన సభలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి గాలి అరవింద, వాడవల్లి అరుణ, డీవీ సోమయ్యశాస్త్రి, డాక్టర్ నారాయణం వేణుగోపాల్, త్రిపురారిభట్ల సత్యజ్ఞాన ప్రసూనాంబ, మన్నెపల్లి ఆదిశేషగిరిరావు, కావూరి సత్యనారాయణ, పిడుగు ఆదిలక్ష్మి, కొల్లిపర మండల బ్రాహ్మణ ఐక్యవేదిక సభ్యులు కాంతారావు, చంటి, శర్మ, జగన్నాథాచార్యులు మాట్లాడారు.

జగనన్న సారథ్యంలో అన్ని వర్గాలకు సమాన అభివృద్ధి

–ఎమ్మెల్యే మేకతోటి సుచరిత


వడ్డమానులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

లింగాయపాలెం(తాడికొండ): అన్ని వర్గాలకు అభివృద్ధిని సమానంగా పంచిన జగనన్నకు మెండుగా ప్రజలు ఆశీస్సులు ఉన్నాయని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత అన్నారు. తుళ్ళూరు మండలం లింగాయపాలెం, వడ్డమాను గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆమె ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుచరిత మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర సాక్షిగా చెప్పిందే చేసి చూపించి గత 5 సంవత్సరాల్లో ప్రతి పేదవాడిని ఆర్థికంగా ఆదుకున్నాడనేందుకు జరిగిన అభివృద్ధే నిదర్శనమన్నారు. గతంలో సంక్షేమ పథకాలు అంటే జన్మభూమి కమిటీలు, ఆయా పార్టీల నాయకులు చెప్పిన వారికే వచ్చేవి తప్ప అర్హులకు ఏ మాత్రం దక్కిన దాఖలాలు లేవని నేడు అందుకు భిన్నంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి ఇంటికే వచ్చి వలంటీర్లు దరఖాస్తు చేసి మరీ సంక్షేమ పథకాలు అందించి కుటుంబ సభ్యుడిలా ఆదుకున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కొప్పుల శేషగిరిరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల కిషోర్, గ్రామపార్టీ అధ్యక్షుడు ఐనవోలు చంటి, కలపాల ప్రభుదాసు, వెంగళరెడ్డి, జిల్లా జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం నాయకులు శృంగారపాటి సందీప్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు చలివేంద్రం సురేష్, రాష్ట్ర సేవాదళ్ నాయకులు బుర్రా వెంకట శివారెడ్డి, నెక్కలు, తుళ్ళూరు, మందడం సొసైటీ చైర్మన్‌లు మున్నంగి కోటిరెడ్డి, నాయుడు నాగేశ్వరరావు, ఆలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర సేవాదళ్ అధికార ప్రతినిధి దానం వినోద్, వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు ఆలోకం సురేష్, చనుమోలు రామారావు, గొట్టం వెంకటరెడ్డి, పుట్టి సుబ్బారావు, చుండు వెంకటరెడ్డి, గద్దర్ చెన్నకేశవ మాతంగి, ఐనవోలు సుధీర్, అక్కల లక్ష్మీనారాయణ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కౌన్సెలింగ్ ఎంతో ఉపయుక్తం

కేఎల్‌యూ ట్రిపుల్ ఈ కౌన్సెలింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం. జగదీష్

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్‌యూ విజయవాడ హైదరాబాద్ క్యాంపస్‌లలో నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారని కేఎల్‌యూ ట్రిపుల్ ఈ కౌన్సెలింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎ.జగదీష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సెలింగ్‌కు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని, విద్యార్థులకు వచ్చిన ర్యాంకులు, ఇంటర్‌లో వచ్చే మెరిట్ మార్కులు, జేఇఇ మెయిన్స్ ర్యాంకుల ఆధారంగా వారు కోరుకున్న విభాగాన్ని పొందవచ్చని అన్నారు. కేఎల్‌యూ ట్రిపుల్ ఈ ప్రోగ్రామ్‌లలో పలువురు విద్యార్థులకు నూరుశాతం ఫీజు రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు కేఎల్‌యూలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. తమ విద్యాసంస్థలో ఇంజినీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. కేఎల్‌యూ ట్రిపుల్ ఈ 2024 కౌన్సెలింగ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎం. సుమన్ మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ర్యాంకులు పొందిన విద్యార్థులకు ఉపకార వేతనాల ద్వారా ఫీజుల్లో రాయితీ ఇస్తున్నామన్నారు. క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో జాతీయ, రాష్ట్రీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా ఫీజులో రాయితీ కల్పిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్స్‌లర్లు ఎ.వి.ఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు, అన్ని విభాగాల విభాగాధిపతులు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు వైఎస్సార్ సీపీలో సముచిత స్థానం

గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య


మాట్లాడుతున్న రోశయ్య, వేదికపై ఎమ్మెల్యేలు ముస్తఫా, గిరిధర్, అభ్యర్థి నూరి ఫాతిమా

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): వైఎస్సార్ సీపీలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే, గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య పేర్కొన్నారు. ఆదివారం రాజాగారితోటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తూర్పు నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కిలారి రోశయ్య మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, ప్రాంతీయ భేదం లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ఒక పక్క దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోందని పలు నివేదికలు చెబుతుంటే ప్రతిపక్ష పార్టీలన్నీ కూటమిగా ఏర్పడి అభివృద్ధి ఏమి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరి ఫాతిమా మాట్లాడుతూ కన్యకపరమేశ్వరి అమ్మవారి గుడి ఎండోమెంట్ ఆధీనంలో నుంచి తొలగించి ఆర్యవైశ్యులకు స్వయం ప్రతిపత్తి కలిగించే విధంగా తగిన కృషి చేస్తానన్నారు. నాన్న మొహమ్మద్ ముస్తఫా పదేళ్లు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులను గాని ఇతర వ్యాపారస్తుల వద్ద మంచి పేరు తెచ్చుకున్నారని.. నేను అదే విధంగా మంచిపేరు తెచ్చుకుంటానన్నారు. తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను అందరికీ మంచి చేశానన్నారు. ఎవరికి కూడా ఎటువంటి హాని తలపెట్టలేదన్నారు. కన్యకపరమేశ్వరి గుడి అంశానికి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ గత టీడీపీలో హయాంలో ఆర్యవైశ్యులకు కనీస గౌరవం ఉండేది కాదన్నారు. తన పేరు కూడా చంద్రబాబు తెలియదని చెప్పడం అతిశయోక్తిగా ఉందన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్ మాత్రం నన్ను ఆప్యాయంగా పిలిచేవారని, అంతేకాకుండా ఆర్యవైశ్యులకు రాజకీయంగా పెద్ద పీటవేశారన్నారు. తూర్పులో నూరిఫాతిమా, పశ్చిమలో విడదల రజిని, ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్యకు ఓట్లు వేసి గెలిపించడం ద్వారా తనకు ఓట్లు వేసిన వారవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నా రు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో ఆర్యవైశ్యులకు అగ్రస్థానం ఉంటుందన్నారు. టీడీపీ హయాంలో ఆర్యవైశ్యులను కించపరచడమే కాకుండా పట్టించుకున్న పాపన పోలేదన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ముఖ్యనాయకులు ఆతుకూరి ఆంజనేయులు, సాధు ప్రతాప్, ఆత్మకూరి నాగేశ్వరరావు, రాయవరపు అశోక్, కె.వి.బ్రహ్మం, రామారావు, చిన్ని, తూర్పు నియోజకవర్గ అబ్జర్వర్ మిట్టపల్లి రమేష్, వైఎస్సార్ సీపీ నాయకులు జీయావుర్ రెహ్మాన్, గులాం రసూల్ పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికలు

మంగళగిరి: విశాఖపట్నంలో మే ఐదో తేదీన జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి లిఫ్టర్లను ఎంపిక చేసినట్లు జిల్లా అసోషియేషన్ నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. సబ్ జూనియర్ విభాగంలో ఈఎల్ వినయశ్రీ, ఆర్.నితిన్, ఎం.షానూన్, ఎన్.జ్ఞాన దివ్య, జూనియర్ ఉమెన్ విభాగంలో ఎం.షానూన్, ఎన్.జ్ఞానదివ్య, జూనియర్ మెన్ విభాగంలో ఆర్.చంగిస్ ఖాన్, హెచ్.రమేష్ శర్మ, వై.హర్ష వర్ధన్, కౌశిక్, ఆర్.లలిత్ శశాంక్, పి దేవేందర్‌రెడ్డి, పి.పృధ్వీకుమార్, ఎ.రామకృష్ణ, కె శ్రీకాంత్, బి.విజయ్‌తేజలు ఎంపికకాగా వారిని అసోసియేషన్ ప్రతినిధులు షేక్ సంధాని, ఆర్‌ఎస్ వంశీకృష్ణ తదితరుల అభినందనలు తెలిపారు.